www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

సోమవారం

14 ఏప్రిల్ 2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003




# వందేళ్లు నిలిచేలా భూభారతి

సామాన్య రైతులకు కూడా సులభంగా అర్థమయ్యేలా, అత్యాధునికంగా, ఏ సమస్య లేకుండా వందేళ్ల పాటు నడిచే భూ భారతి వెబ్‌సైట్‌ను రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. భూభారతి నిర్వహణ విశ్వసనీయత సంస్థకు అప్పగించాలని చెప్పారు. ఆదివారం జుబ్లీ హిల్స్ లోని తన నివాసంలో భూ భారతి పోర్టల్ పై ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టల్ రూపకల్పన, నిర్వహణపై ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. భూ భారతి వెబ్‌సైట్ సరళంగా, పారదర్శకంగా ఉండాలన్నారు. భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా దాన్ని రూపొందించాలని సూచించారు. ఇప్పటికే ఈ నెల 12న నిర్వహించిన సమీక్షలో భూభారతి పోర్టల్ రూపకల్పనలో ప్రజలకు సౌకర్యం అంశాన్ని సీఎం ప్రస్తావించారు. భూభారతి పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని అమలు చేయనున్న నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమీక్షలు నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం తొలుత ఈ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనుంది. తర్వాత దశల వారీగా మిగతా జిల్లాల్లో అమలు చేయనుంది.

— కలంజ్యోతి, హైదరాబాద్

- సామాన్యులకు అర్థమయ్యేలా వెబ్ సైట్ కు రూపకల్పన
- భద్రతాపర సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు
- మూడు పైలెట్ మండలాల్లో నేటి నుంచి అమలు
- దశలవారీగా మిగతా జిల్లాల్లోనూ..



## అప్పు చేయలేదనడం హాస్యాస్పదం

- ప్రజలను తప్పుదోవ పట్టించే పనులు మానుకోవాలి
- టీజీఐఎస్‌సీకి ఈ భూములు ఇచ్చిన మాట వాస్తవం కాదా?
- టీజీఐఎస్‌సీ ద్వారా రుణాలు తెచ్చారు
- రూ.170 కోట్లు కమీషన్ ఇచ్చారు
- రేవంత్ రెడ్డికి సహకరిస్తున్న బీజేపీ ఎంపీ ఎవరో చెప్పాలి

3లో

# శ్రీధర్‌బాబువి పచ్చిఅబద్ధాలు

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

# కొండగట్టులో ముగిసిన చిన్నజయంతి ఉత్సవాలు

తిరుగుప్రయాణంలో భక్తులు



4లో



## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**కలంజ్యోతి, గీసుకొండ :** మండల కేంద్రంలో కీర్తిశేషులు తుప్పరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుప్పరి వికాస్ ఏర్పాటుచేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం గీసుకొండ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దౌడు అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారన్నారు. అటువంటి మహానేత విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.




# వనజీవి ఆశయసాధనకు కృషి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం, బాధాకరం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో పద్మశ్రీ వనజీవి రామయ్య మృతదేహాన్ని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జీవించినంత కాలం ఎం సాధించారనేది ఆలోచించాలని సూచించారు. రామయ్య చెట్లను పెంచే కార్యక్రమంలో ఆర్థికంగా ఒడిదుడుకులు ఉన్న కోటి మొక్కలు పైగా నాటారని తెలిపారు. మొక్కలు ఎలా పెంచాలి అని మొక్కలతో వచ్చే లాభాలు ప్రజలకు వివరిస్తూ అనేక ప్రాంతాల్లో ఆయన మొక్కలు నాటారని తెలిపారు. వనజీవి రామయ్యకు చిరకాల కోరికలు ఉన్నాయని, కుటుంబ సభ్యులు చెప్పారని వాటిని నెరవేరుస్తామని మంత్రి చెప్పారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి, సీఎంతో మాట్లాడి వాటిని నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత కుటుంబ సభ్యులతో చర్చించి రామయ్య ఆశయ సాధనకు కుటుంబ సభ్యులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, కాంగ్రెస్ నేతలు తుళ్లూరు బ్రహ్మయ్య, మద్ది మల్లారెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, రామూర్తినాయక్, మద్ది కిషోర్ రెడ్డి, పంతులు నాయక్, సీపీఐ నాయకులు దండి సురేష్ ఉన్నారు.





# ఘనంగా రామలింగేశ్వరస్వామి కల్యాణం

## హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో చైర్మన్ ఊడుగుల వేణు ఆధ్వర్యంలోశివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై, మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం దొంతి మాట్లాడారు. ప్రజలకు ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఉప్పరపల్లి గ్రామ అధ్యక్షుడు వట్టే తిరుపతిరెడ్డి, వ్యవసాయ శాఖ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, అమీనాబాద్ మాజీ సర్పంచ్ రమేష్, తోకల శ్రీనివాస్ రెడ్డి, నన్నెబోయిన రమేష్, మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాసరెడ్డి, సిద్ధన మంచాల సదయ్య, అందే వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల లక్ష్మారెడ్డి, రమేష్, పెరుమాండ్ల మల్లారెడ్డి, బల్గూరి నరేందర్ రెడ్డి, అనుమాండ్ల నాగరాజు, దొనకొండ కర్ణాకర్ రెడ్డి, రూపిక, శ్రావణ్, పెరుమాండ్ల సుదర్శన్ రెడ్డి, సమ్మెట భిక్షపతి, వట్టే రవికిరణ్ రెడ్డి, వట్టే భరత్ కుమార్ రెడ్డి, సామల సంపత్, కుంట తిరుపతి, పోలాటి గణపతిరెడ్డి, గుల్లపల్లి రమేష్, బొమ్మెర కుమ్మాలు, పులి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్

# మర్రి రాజుకు సన్మానం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఈసీ మెంబర్ గా అత్యధిక ఓట్లతో గెలుపొందిన చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన న్యాయవాది మర్రి రాజును ఆదివారం మండల కేంద్రంలో ఎస్ఎస్సీ 199596 బ్యాచ్ కి చెందిన తోటి మిత్రులు పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్ లో రాజు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుండే కుమారస్వామి, దొంతి మంజుల, ముదురు రమేష్, కలకోటి వీరభద్రయ్య, గోపు భూపాల్ రెడ్డి, బొంత రవీందర్, కేశబోయిన నరసింహరాములు, ఉప్పుల వీరస్వామి, దొంతి సంతోష్, వరంగంటి సంతోష్, చెవ్వ రాజేంద్రప్రసాద్, కుసుమ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి 3
సోమవారం 14.04.2025 General News

# శ్రీధర్‌బాబువి పచ్చిఅబద్ధాలు



## బీజేఎల్పీ నేత ఏలేటి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** అప్పు చేయలేదని మంత్రి శ్రీధర్ బాబు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేందర్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇకనైనా శ్రీధర్ బాబు ప్రజలను తప్పుదోవ పట్టించే పనులు మానుకోవాలని హితవు పలికారు. టీజీఐఎస్‌సీకి ఈ భూములు ఇచ్చిన మాట వాస్తవం కాదా? టీజీఐఎస్‌సీకి బాండ్స్ రూపంలో ఐసీఐసీఐ వద్ద అప్పు తెచ్చిందా? లేదా? అని నిలదీశారు. ద్వైపాక్షిక ఒప్పందం చేసుకొని రుణం తీసుకున్న మాట వాస్తవమన్నారు. ప్రభుత్వం నుంచి నేరుగా రుణాలు తీసుకుంటే ఎఫ్ ఆర్ బీఎం పరిధిలోకి రాకుండా టీజీఐఎస్‌సీ ద్వారా రుణాలు తెచ్చారన్నారు. లోన్ తీసుకురావడానికి రూ.170 కోట్లు కమీషన్ ఇచ్చారా? లేదా? అని ప్రశ్నించారు. శుక్రవారం కూడా 2 వేల బాండ్స్ ద్వారా లోన్స్ తెచ్చారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు ఇలా అందరూ కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన చెందారు. అంతేకా దు.. హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో కేటీఆర్ హస్తం ఉన్నట్లు తమకు అనుమానంగా ఉందని ఆరోపించారు. హెచ్‌సీయూ భూములు అమ్ముకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి సహకరిస్తున్న బీజేపీ ఎంపీ ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ ఎంపీ పేరు బయటపెట్టే దమ్ము లేనప్పుడు పదే పదే మీడియా ముందు గగ్గోలు పెట్టడమైనా ఆపేయాలని సూచించారు. అసెంబ్లీ లో హెచ్ సీయూ భూముల్లో గుంట నక్కలు ఉన్నాయన్నారు.. వారు ఎవరో చెప్పడం లేదని, సీఎం ఎందుకు స్పందించడం లేనిదని ప్రశ్నించారు. మద్రాస్ చీకటి ఒప్పందంలో భాగంగానే రెండు పార్టీలు బీజేపీని బద్నాం చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ చేసే పోరాటం చూసి రెండు పార్టీలు తమపై ఆరోపణ చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో హెచ్ సీయూ కాదు.. ఏ భూమి అమ్మడానికి వీలులేదని స్పష్టం చేవారు. భూముల అమ్మకం పై ప్రజల పక్షాన బీజేపీ కొట్లాడుతునే ఉంటుందని తేల్చిచెప్పారు.

# కుమారుడితో తిరిగొచ్చిన పవన్

కలంజ్యోతి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన చిన్నకుమారుడు మార్క్ శంకర్ ను తీసుకొని సింగపూర్ నుంచి హైదరాబాద్ కు తిరిగొచ్చారు. ఇటీవల సింగపూర్ పాఠశాలలో జరిగిన ప్రమాదంలో పవనోవిచ్ కు గాయాలయ్యాయి. దీంతో ఆందోళన చెందిన పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కుమారుడు పూర్తి స్వస్థత చేకూరాక నగరానికి వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో కొడుకును హత్తుకున్న వీడియో బయటకు రావడంతో సోషల్ మాధ్యమంగా భావోద్వేగ పోస్టులను అభిమానులు షేర్ చేసుకుంటున్నారు.







## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో స్థానిక అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహంను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏసుబాబు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన యూత్ నాయకులు జైహింద్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** అశోక చక్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు కే ఏసుబాబు జన్మదిన వేడుకలు జగద్గిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఆర్ఎస్ యువ నాయకులు కే జైహింద్ పాల్గొని ఏసుబాబును సన్మానించి కేక్ కట్ చేశారు అనంతరం ఒక వీల్ చైర్ ను బహూకరించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ వికలాంగుల సంఘం నాయకులు ఏసుబాబును సన్మానించడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు అన్నీ ఉన్నా పనిచేయని వారు వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, శ్రావణ్, విజయ్, రమ, మాధవి, భ్రమరాంబ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

**కలంజ్యోతి, గీసుకొండ :** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలో గరీబ్ నగర్ నుండి కీర్తినగర్ వరకు డివిజన్ అధ్యక్షుడు ధూపాకీ సంతోష్ ఆధ్వర్యంలో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ప్రభుత్వం అవమానించిందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.





## ఉత్సవాలు విజయవంతంపై చైర్మన్ ఇప్పపల్లి హర్షం

**కలంజ్యోతి, మల్యాల :** ముత్యంపేటలోని కొండగట్టు శ్రీఆంజనేయ దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్పపల్లి శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కొండగట్టులో 'ఈనెల 11 నుంచి 13 వరకు శ్రీఆంజనేయస్వామి వారి చిన్నహనుమాన్ జయంతి అత్యంత వైభవంగా జరిగినది. శ్రీస్వామివారి దర్శనార్థం సుమారు 4 లక్షల మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు. చిన్న జయంతి ఉత్సవాలు నేటితో ముగిసిన సందర్భంగా దేవస్థానం, ఇతర ప్రభుత్వ శాఖ సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాలకు సహకరించిన జిల్లా కలెక్టర్, జగిత్యాల ఎస్పీ, వివిధ జిల్లాస్థాయి అధికారులు వివిధ ప్రభుత్వ శాఖలు ,రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఫైర్ శాఖ, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ వాటర్ సప్లై స్వచ్ఛంద సంస్థలు, సేవా సమితి సభ్యులు, వివిధ దేవాలయాల నుంచి వచ్చిన డిప్యూటేషన్ సిబ్బంది, బ్యాంకు సిబ్బందికి, పాత్రికేయులకు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారికి సేవలు అందించినందుకు గానూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మల్లీశ్వరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, డైరెక్టర్లు లక్ష్మణచారి, లక్ష్మారెడ్డి, ప్రకాష్ రెడ్డి, బాపురెడ్డి, అంజయ్య, రాజేశ్వరి, అజయ్ రెడ్డి, రాజేష్, దిలీప్, హన్మంత్, నర్సింగం, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు కోరేపు వెంకటేష్, నేరెళ్ల సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# కొండగట్టులో ముగిసిన చిన్నజయంతి ఉత్సవాలు

### తిరుగు ప్రయాణంలో భక్తులు

**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మూడు రోజులుగా జరిగిన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. అంజన్నను దర్శించుకుని భక్తులు తిరుగు ముఖం పట్టారు. మూడు రోజులపాటు దాదాపు 4 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ రఘుచందర్ జయంతి ఉత్సవాల విజయవంతం కోసం కృషి చేశారు. ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఉత్సవాల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఆలయ పర్యవేక్షకులు హరిహరనాథ్, సునీల్, చంద్రశేఖర్, స్థానాచార్యులు కపీంధర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేంద్రప్రసాద్ స్వామి, రఘు, ఉపప్రధాన అర్చకులు చిరంజీవి, మారుతీ, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, ముఖ్యంగా పారిశుధ్య సిబ్బంది వారివారి విధులు ఎక్కడా కూడా నిర్లక్ష్యం చేయకుండా నిర్వర్తించారు.







Cinema కలంజ్యోతి
సోమవారం 14.04.2025



## స్టన్నింగ్ లుక్స్‌లో ప్రణీత

టాలీవుడ్ హీరోయిన్ ప్రణీత శుభాష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది. తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. కానీ, అనుకున్నంత స్టార్ డమ్ అయితే రాలేదు. దాంతో సినిమాల్లో సెకెండ్ హీరోయిన్‌గా నటించసాగింది. అయినప్పటికీ నో యూజ్. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పడే పెళ్లి చేసుకుంది. అంతేకాకుండా ఒక పాప, బాబుకు కూడా జన్మనిచ్చింది. ప్రస్తుతం మ్యారీడ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తుంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ లేటెస్ట్ ఫొటో షూట్‌స్‌తో అభిమానులకు దగ్గరవుతూ ఉండేది ఈ బ్యూటీ. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతున్నది. తాజాగా ప్రణీత తన ఇన్ స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో వైట్ కలర్ డ్రెస్ వేసుకుని స్టన్నింగ్ లుక్స్‌తో ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. దాంతో ఈ పిక్స్ కాస్త నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు సూపర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.